ఆదాయం పెంచాలి: ఈడీ మయాంక్ మిట్టల్

సిటీ బ్యూరో, ఏప్రిల్ 9, (నమస్తే తెలంగాణ): జలమండలి ఆదాయం పెంచాలని ఈడీ మయాంక్ మిట్టల్ తెలిపారు. బుధవారం ప్రధాన కార్యాలయంలో ఆయన రెవెన్యూ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ రెవెన్యూ పెంచేందుకు చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా ఇప్పటివరకు అధిక బకాయి ఉన్న కనెక్షన్లను గుర్తించి ప్రత్యేక దృష్టి సారిస్తే ప్రతినెల బోర్డుకు మరింత ఆదాయం సమకూరనుందని తెలిపారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

కవాడిగూడ, ఏప్రిల్ 9: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాసురామ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు అంసోలు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బహుజన ముక్తి పార్టీ, రాష్ట్రీయ పిచ్‌డా వర్గ మోర్చా, రాష్ట్రీయ పరివర్తన్ మోర్చాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన జైల్‌బరో కార్యక్రమంలో భాగంగా బుధవారం బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాసురామ్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహించారు.

HRC RECREATION CHAMBERS
Corporate Identity Number (CIN): U92490TG2018NPL126656
Registered Office: Race Course, 16-10-1/A/1,
Malakpet, Hyderabad, Telangana- 500036. Website: http://www.hydraces.com,
Email: secy@hydraces.com Contact Details: +91 96666 68912

NOTICE OF EXTRAORDINARY GENERAL MEETING, CUT-OFF DATE, AND E-VOTING INFORMATION

Notice is hereby given that the Extraordinary General Meeting (EGM) of the members of HRC Recreation Chambers ("Chambers" or the "Company") will be held on Monday, April 28, 2025 at 11.45 A.M. (IST) through Video Conferencing ("VC") /Other Audio-Visual Means ("OAVM") in compliance with the all applicable provisions of the Companies Act, 2013 and rules made thereunder read with the applicable circulars on the matter issued by the Ministry of Corporate Affairs ("MCA"), to transact the businesses set out in the Notice of EGM. Members attending the EGM through VC/OAVM shall be reckoned for the purpose of quorum under Section 103 of the Act.

In compliance with the relevant circulars, the notice of EGM has been sent on Wednesday, April 09, 2025, through electronic mode to those members whose emails IDs are registered with the Company and a physical notice has been sent to the registered address to those members whose email IDs are not registered with the Company. The aforementioned documents are also available on the website of the Company.

Instructions for remote e-voting and e-voting during EGM:

The Company is providing to its members a facility to exercise their right to vote on resolutions proposed to be transacted at EGM by electronic means ('e-voting'). Members may cast their votes remotely using the e-voting system of Central Depository Services Limited (CDSL) on the dates mentioned below ('remote e-voting'). Further, the facility for voting through the e-voting system will also be made available at the EGM ('Insta Poll'), and members attending EGM who have not cast their vote(s) by remote e-voting will be able to vote at the EGM through Insta Poll. The Company has engaged CDSL as the agency to provide an e-voting facility. Further, the Company has appointed M/s VCAN & Associates, Practicing Company Secretaries, as scrutinizers of the e-voting process.

Information and instructions, including details of user ID and password relating to e-voting, have been sent to the members through e-mail and courier (from CDSL separately) as a part of the Notice of EGM. The same login credentials should be used for attending the EGM through VC/OAVM. The manner of remote e-voting and voting by Insta Poll is provided in the Notice of EGM.

The remote e-voting facility would be available during the following voting period:

Commencement of remote e-voting	Friday, April 25,2025, at 09.00 AM
End of remote e-voting	Sunday, April 27, 2025, at 05.00 PM

The remote e-voting shall not be allowed beyond the aforesaid date and time, and the remote e-voting module shall be forthwith disabled by CDSL upon expiry of the aforementioned period.

The members who have cast their vote(s) by remote e-voting may also attend the EGM but shall not be entitled to cast their vote(s) again at the EGM.

In case of queries relating to EGM & e-Voting from the e-Voting System, you may write an email to helpdesk.evoting@cdslindia.com or contact on toll-free number 1800 22 55 33 or Mr. N Kiran Reddy, Deputy Secretary on +91 96666 68912 (E-Mail: secy@hydraces.com).

Date: 09.04.2025
Place: Hyderabad

By Order of the Board of Stewards
For HRC Recreation Chambers
Surender Reddy Ramasahayam
Chairperson and Director (DIN: 00083972)

హనుమాన్ శోభాయాత్ర ఏర్పాట్లకు బందోబస్తు

నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్

సిటీబ్యూరో, బొల్లారం, అబిడ్స్ జియాగూడ, ఏప్రిల్ 9(నమస్తే తెలంగాణ): ఈనెల 12న హనుమాన్ విజయయాత్ర సందర్భంగా నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, యాత్ర సజావుగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లపై సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ బుధవారం హనుమాన్ యాత్ర నిర్వాహకులతో కోటిలోని ఉస్మానియా మెడికల్ కాలేజి ఆడిటోరియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివి ఆనంద్ మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో హనుమాన్ విజయయాత్ర నిర్వహించాలని, యాత్ర సందర్భంగా ఎవరైనా కొత్తవారు చేరితే వారిపై దృష్టి పెట్టి సంబంధిత పోలీసు అధికారులకు ముందు జాగ్రత్త చర్యగా తెలియజేయాలన్నారు. ఊరేగింపు సమయంలో నిర్వాహకులు యాత్ర జరుగుతున్న ప్రాంతాల్లో ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని సూచించారు. విగ్రహాల ఎత్తులో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, రైల్వే బ్రిడ్జ్ కన్నా ఎక్కువ ఎత్తు విగ్రహాలు పెడితే వాటిని వేరే మార్గంలో పంపాలని చెప్పారు. ఊరేగింపుఉలో డిజె సిస్టమ్‌లు లేకుండా చూడాలని, సౌండ్ మిక్సర్ లేకుండా పెద్ద సౌండ్ బాక్సులు పెట్టుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ సూచన మేరకు శనివారం వర్షం వచ్చే సూచన ఉందని, ఇందుకోసం జిహెచ్ ఎంసి, ట్రాఫిక్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సిపి సూచించారు. ఊరేగింపులో ఎంతమంది ఎన్ని వాహనాలు వినియోగిస్తున్నారో ముందుగానే ట్రాఫిక్ పోలీసులకు తెలియచేయాలని, నిర్వాహకులు రోప్ పార్టీ సభ్యులకు శిక్షణ నిచ్చి వారిని వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ సిటీ కమిషనరేట్ పరిధిలో 150, సైబరాబాద్, రాచకొండ పరిధిలో నుంచి 46 విజయయాత్రలు తీస్తున్నారని సిపి సివి ఆనంద్ తెలిపారు. ఈ యాత్రకు మొత్తం 17వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అదనపు బలగాలతో మరింత బందోబస్తు కల్పిస్తామని సిపి తెలిపారు. ప్రధాన విజయయాత్ర డౌలిగూడ రామమందిరం నుంచి ప్రారంభమై నారాయణగూడ, ఆర్‌టిసి చౌరస్తా, అశోక్‌నగర్, కవాడిగూడ, బైబిల్‌హౌజ్ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ వరకు దాదాపు 12.2 కిలోమీటర్ల మార్గాన్ని నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంలో సిపి వెంట లాఅండ్ ఆర్డర్ అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, జిహెచ్‌ఎంసి అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్, విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షుడు బి. నర్సింహమూర్తి, భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీరాములు, విహెచ్‌పి రాష్ట్ర కన్వీనర్ అఖిల్‌లతో పాటు సైబరాబాద్; రాచకొండ పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

హనుమాన్ యాత్ర నిర్వాహకులతో మాట్లాడుతున్న సీపీ ఆనంద్

కార్మికులే లక్ష్యంగా గంజాయి విక్రయాలు

నగరంలో ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

ఐదుగురి అరెస్ట్.. రూ.6.50 లక్షల గంజాయి పట్టివేత

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): గంజాయి విక్రయాలపై గత రెండు రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎస్‌టీఎఫ్ అధికారులు నగరంలోని వేర్వేరు చోట్ల దాడులు నిర్వహించి ఐదుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 6.50 లక్షల విలువ చేసే 12.785 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విశాఖపట్నంలోని గాజువాకకు చెందిన షేక్ సాహెబ్ ఖాన్, మహ్మద్ అలీలు అరకు, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తారు. హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ బృందంతో కలిసి ముసారాంబాగ్ మెట్రోస్టేషన్ పరిసరాల్లో షేక్‌సాహెబ్ ఖాన్ వద్ద నుంచి మహ్మద్‌అలీ గంజాయి తీసుకుంటుండగా నిందితులిద్దరిని పట్టుకుని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.4.5లక్షల విలువ చేసే 9.012కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం కేసును మలక్‌పేట ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

అమీర్‌పేటలో....

గుంటూరు జిల్లా బాపట్ల ప్రాంతానికి చెందిన చుక్కా ఆనంద్ బాబు అమీర్‌పేట పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు జరుపుతున్నాడు. ఎస్‌టీఎఫ్ సీఐ వెంకట్, ఎస్సై శివ తమ సిబ్బందితో కలిసి గంజాయి విక్రయిస్తున్న నిందితుడిని పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.50వేల విలువచేసే కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును అమీర్ పేట ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

ఆటోలో ల్యాప్‌టాప్‌లు మరిచిపోతే..

మలక్ పేట ఏప్రిల్ 9 : ఐటీ ఉద్యోగి ల్యాప్ టాప్ లను ఆటోలో మరచిపోవడంతో పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు ఓ ఆటో డ్రైవర్. ఈ సంఘటన చా దర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథ ం ప్రకారం .. చైతన్యపురి సాయి రాఘవేంద్ర రెసిడెన్సికి చెందిన శ్రీనివాసరావు ఐటీ ఉద్యోగి. ఈ నెల3న సీతారాంబాగ్‌లో విధులు ముగించుకొని ఉప్పల్ చిల్కానగర్ కు చెందిన పడిగే మచనే రామచందర్ ఆటోలో ఇంటికి బయలుదేరాడు. దిగే సమయంలో తన కార్యాలయానికి చెందిన రెండు ల్యాప్ టాప్ లను ఆటోలోనే మరచిపోయి దిగిపోయాడు. వెంటనే చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే ఆటోలో ల్యాప్ టాప్ లను గుర్తించిన ఆటో డ్రైవర్ వెళ్లి మహంకాళి పోలీస్ స్టేషన్లో అప్పగించాడు. అయితే మహంకాళి పోలీస్ స్టేషన్, చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ అధికారులు రెండు ల్యాప్ టాప్ లను బుధవారం శ్రీనివాసరావుకు అందజేశారు. ఆటో డ్రైవర్ నిజాయితీని మెచ్చుకున్న పోలీస్ అధికారులు అతనికి రూ.1000 నగదును అందజేసి సన్మానించారు.

ల్యాప్ టాప్‌లను శ్రీనివాసరావుకు అందజేస్తున్న చాదర్‌ఘాట్ పోలీసులు

పట్టుబడ్డ పోకిరీలకు కౌన్సిలింగ్

కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న రాచకొండ పోలీసులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): బాలికలు, మహిళలను వేధించే పోకిరీలను షీటీమ్స్ వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాచకొండ సీపీ సుధీర్‌బాబు అన్నారు. బస్టాండ్‌లు, రైల్వే, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లతో పాటు ఇతర బహిరంగ ప్రదేశాల్లో షీ టీమ్స్ డెకాయి ఆపరేషన్లు నిర్వహిస్తుందని, పోకిరీల చేష్టలను సాక్ష్యాలతో సహా గుర్తించి వారిని పట్టుకొని న్యాయస్థానాలలో హాజరుపరుస్తున్నామని సీపీ తెలిపారు. కాగా షీటీమ్స్‌కు పట్టుబడ్డ వారికి రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో వారి వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో డీసీపీ ఉషా విశ్వనాథ్ నేతృత్వంలోని బృందం కౌన్సిలింగ్ నిర్వహించాయి. గత నెల 1వ తేదీ నుంచి 31 వరకు రాచకొండ షీ టీమ్స్‌కు 249 ఫిర్యాదులు అందాయని డీసీపీ తెలిపారు. అందులో ఫోన్ల ద్వారా 30, సోషల్‌మీడియా యాప్స్ ద్వారా 87, నేరుగా 132 ఫిర్యాదులు అందగా అందులో 14 క్రిమినల్ కేసులు, 84 పెట్టి కేసులు నమోదు చేసి మిగతా 116 మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు డీసీపీ వివరించారు. మెట్రో రైల్లో డెకాయి ఆపరేషన్‌లో 13 మంది పోకిరీలు పట్టుబడగా వారిని మెట్రో స్టేషన్ల అధికారుల ద్వారా జరిమినాలు విధించామన్నారు. ఈ కౌన్సిలింగ్ సమావేశంలో ఇన్స్‌పెక్టర్ ముని, అంజయ్యతో పాటు అడ్మిన్ ఎస్సై రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

రూట్‌ను పరిశీలించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు. త్వరలో జరుగనున్న జయంతి ఉత్సవాలు, ర్యాలీల సందర్భంగా ఆయన బుధవారం రూట్ మ్యాప్‌లను పరిశీలించారు. కర్మన్‌ఘాట్ లోని హనుమాన్ ఆలయం వద్ద ప్రారంభమయ్యే ప్రధాన ర్యాలీ కొత్తపేట, చంపాపేట్, సింగరేణికాలనీ, సరూ ర్‌నగర్ ట్యాంక్‌బండ్, పోస్టాఫీస్ గాంధీ విగ్రహం, సరస్వతినగర్, దిల్‌సుఖ్‌నగర్‌ల మీదుగా హైదరాబాద్‌లోకి ప్రవేశిస్తాయి. ఈ నేపథ్యంలో ర్యాలీలు కొనసాగే రూట్లను ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు, ఎస్వీ డీసీపీ నర్సింహారెడ్డి, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య తదితర అధికారులతో కలిసి రూట్ మ్యాప్‌ను సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. ప్రజలు సంతోషంగా, శాంతియుతంగా వేడుకలు జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలని కమిషనర్ కోరారు.

రైలు ఢీ కొని ట్రాక్ మెన్ మృతి

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 9: రైలు పట్టాలు దాటుతున్న రైల్వే ట్రాక్ మెన్‌ను రైలు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అల్వాల్ ప్రాంతానికి చెందిన సురేష్ (40) రైల్వే ట్రాక్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో విధులు నిర్వహించిన అనంతరం సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో ప్లాట్ ఫారం పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో మోసం

కేసు నమోదు

బంజారాహిల్స్, ఏప్రిల్ 9 : సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తులపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. రంగారెడ్డి జిల్లా గుర్రంగూడ కు చెందిన సీతా మహాలక్ష్మి కుమార్తె బీటెక్ పూర్తిచేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో తుమ్మ దివ్యవాణి అనే యువతి పరిచయం అయింది. జూబ్లీహిల్స్‌లోని ట్రిసన్ టెక్నాలజీస్ సంస్థలో తాను పనిచేస్తున్నానని, తమ సంస్థ డైరెక్టర్లు మురారి హనీషా, బచ్చు వెంకటశివరామకృష్ణారెడ్డిల వద్దకు తీసుకువెళ్లి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికింది. వారివద్దకు వెళ్లగా కొన్నాళ్లపాటు ట్రైనింగ్ తీసుకోవాల్సి ఉంటుందని, ట్రైనింగ్ సమయంలో రూ.30వేల చొప్పున జీతం ఇస్తామని చెప్పారు. దీనికోసం రూ.2.50 లక్షలు వసూలు చేశారు. నెలలు గడిచినా ట్రైనింగ్ ప్రారంభం కావడంతో పాటు ఉద్యోగం మాటే ఎత్తకపోవడంతో అనుమానం వచ్చి జూబ్లీహిల్స్‌లోని ఆఫీసుకు వెళ్లి నిలదీయగా డబ్బులు వెనక్కి ఇచ్చేందుకు అంగీకరించారు. పలు దఫాలుగా రూ.85 వేలు తిరిగి చెల్లించిన నిర్వాహకులు మిగిలిన రూ.1.65లక్షలను ఇవ్వకపోగా బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో బాధితురాలు సీతామహాలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు నిందితులపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

క్రికెట్ బెట్టింగ్.. ముగ్గురి అరెస్ట్

మల్కాజిగిరి ఏప్రిల్ 9 : క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. ఓల్డ్ అల్వాల్ స్టాచు దగ్గర్లో నివసిస్తున్న నవరతన్, రాధాకృష్ణజి, నిఖిల్ స్నేహితులు. వీరు ఆన్లైన్ లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా పోలీసులు పట్టుకొని వారి దగ్గర మొబైలు ఫోన్లు, వారి అకౌంట్లో గల రూ. 2,45,796 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించారు.

పెండ్లి చేసుకుంటానని మోసం చేశాడు

వెంగళరావునగర్, ఏప్రిల్ 9 : పెండ్లి చేసుకుంటానని నమ్మించి ప్రియుడు ప్రియురాలిని మోసం చేసిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ..రహ్మత్ నగర్ లో నివాసం ఉండే యువతి (28) సినిమా ఇండస్ట్రీలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తుంది. అక్కడే ఎడిటర్ గా పని చేసే ఆవుల నిఖిల్ (28) తో పరిచయం ఏర్పడింది. నిఖిల్ పెండ్లి చేసుకుంటానని చెప్పి యువతిని నమ్మించి కోరిక తీర్చుకున్నాడు. యువతి గర్భం దాల్చిన విషయాన్ని ప్రియుడికి చెప్పింది. ఇప్పుడే పిల్లలొద్దంటూ గర్భ నిరోధక మాత్రల్ని మింగించాడు. ప్రియుడితో కలిసి సన్నిహితంగా దిగిన ఫొటోలు, వీడియోలు, చాటింగ్‌ను ఫోన్ లో దాచుకుంది. ఇది గమనించిన నిఖిల్ ప్రియురాలిని గత మార్చి నెలలో ట్యాంక్ బండ్ కు తీసుకెళ్లి ఆమె ఫోన్ తీసుకుని హుస్సేన్ సాగర్ నీటిలోకి విసిరేశాడు. మరో యువతితో చాటింగ్స్, ఫోన్ కాల్స్ చేస్తుండటాన్ని గమనించి ప్రియుడిని నిలదీసింది. ఆ యువతిని ప్రేమిస్తున్నానని..ఆమెనే పెండ్లి చేసుకుంటానని చెప్పేసరికి తాను మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శంతన్‌కుమార్‌కు సీపీ అభినందనలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): రాచకొండ కమిషనరేట్‌లో స్పెషల్ బ్రాంచ్‌లో ఏసీగా పనిచేస్తున్న బసిరెడ్డి రవీందర్‌రెడ్డి కొడుకు శంతన్‌కుమార్ ఇటీవల విడుదలైన టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 30వ ర్యాంకు, మల్టీ జోన్-2లో 12వ ర్యాంకు సాధించాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు శంతన్‌కుమార్‌ను అభినందించారు.

సైబరాబాద్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న11మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కమిషనర్ అవినాష్ మహంతి బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయిన ఇన్‌స్పెక్టర్లను వెంటనే రిలీవ్ చేయాలని, అదే విధంగా రిలీవైన అధికారులు వెంటనే కొత్త పోస్టింగ్స్‌లో రిపోర్ట్ చేయాలని సీపీ ఆదేశించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: కాశీ యాత్ర: 2 జూన్, 10 క్షే, Ac స్లీపర్ బస్ రూ. 20,000/-; రామేశ్వరం యాత్ర: 16 జూన్, 20 క్షే, 13 రో, Ac స్లీపర్ బస్ రూ. 18,500/- @ 9676637578. NT-329241

PLOT FOR SALE

★వౌటుప్పలకి దగ్గరలో విజయవాడ హైవేకి ఆనుకుని ఉన్న DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో గజం కే. 9 వేలు మాత్రమే. రోడ్లు, కరెంట్, డ్రైనేజ్, పార్కులు అన్నీ అభివృద్ధి చేసిన ఈ వెంచర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9948047653. NT-329226

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151. NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-330671

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319. NT-336413

★Hyderabad Near 60 Sq.yards, 2 Lakhs, 2 BHK Independent 36 Lakhs & 60 Lakhs, EMI Monthly 10K, Farm Lands 60 Sq.yards 1.5 Lakhs. 8978181683. NT-336270

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899. NT-336402

WANTED

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602. NT-330861

CHANGE OF NAME

★I, D.AAINDEVI, D/o. D.Ram Gopal Chary, R/o. H.No. 1-135/1, Vinayak Nagar Colony, Medipally, Medipally Mandal, Medchal-Malkajgiri Dist-500 098. I have Changed My Name as DANISHIRALA HAINDAVI. NT-329247

★I, SRINIVAS KOMPALLI, S/o. Late Kotilingam Kompalli, R/o. H.No. 2-2-221/458, Sri Sai Surya Enclave, Macha Bollarum, TS-87. Changed My Name from KOMPALLI SREENIVAS to SRINIVAS KOMPALLI for all Record purpose. NT-329248

★I, SONU ASHOK JAIN, W/o. Manish Jain, R/o. 5-3-826/1, Flat No. 102, Goshamahal, Nampally, Begumbazar, Hyderabad, TS-500 012. After Marriage have Changed My Name to SONU JAIN as per Aadhaar Card for all future purposes. NT-26

★I, SITA LAKSHMI CHAYA MOLLETI, W/o. Rama Krishna Molleti, R/o. H.No. 37-115/2/30, Flat No. 304, Hanumathkrupa Apartments, Sree Colony, Hyderabad-500 056, have Changed My Name from SEETHA LAKSHMI CHAYA MOLLETI / SEETHA LAXMI CHAYA MOLLETI (Old Name) to SITA LAKSHMI CHAYA MOLLETI (New Name) for all Records purpose. NT-1984

★I, DHULLA VENKATESH, S/o. Dulla Thirupathaiah, R/o. 2-16, Meedhi Geri, Mahabubnagar Mandalam, Manikonda, Mahabubnagar, Pin-509 204, Telengana, India, have Changed My Name to DULLA VENKATESH. NT-42364

LOST

★I, NARAM LALITHA, D/o. Naram Govindaiah, R/o. at Flat No. 593, H.N□ 5-58/1, Backside First Cry School, Golden Temple Road, Manikonda, Gandipet Mdl., R.R. Dist., TG-89. Lost My Original Passport No: S6248419, while travelling from Secunderbad to Manikonda. If anyone found, please Cont: 7981823976. NT-329245

★I, D.SRIVALLY, D/o. D.Shankaraiah, R/o. Flat No. 605/LIG/G.F. (M.C.K. House No. 12-11-605), Bharathnagar Colony (Fathenagar), Hyderabad, Telangana State, have Lost My Original Sale Deed Document No. 6383/06, Dated 28th June, 2006, Regd. at SRO Kukatpally. If anybody found, please Call: 9959568929. NT-00302

★I, GANTA APPAL SWAMY, S/o. Ganta Kanaka Raju, R/o. Flat No.301, H.No. 8-2-269/1, Road No. 2, Namitha Raju Builders, Banjara Hills, Hyderabad. We Lost of Sale Deed No. 1223/1987 at SRO Uppal, while going on Bike from Uppal to Narapally Road. Document owner Name: Francies Xavier, S/o. Late D.S.Nathan. If any found, plesae Call: 9000607095. NT-329246

★I, Smt. BAADA RUMA, W/o. Late B.Narsing Rao, R/o. H.No. 2-106, Doddi, Indra Nagar, Ottpally Village, Shamshabad (M), R.R. Dist., T.G-501 218. That I Lost My Original Regd. Sale Deed No: 2620/2018, Dated 05-03-2018, Registered at SRO Shamshabad, Lost on: 25-03-2025 at Ootpally area, Shamshabad, R.R. Dist., T.G. If any found, please Contact: 9948405134. NT-325205

★I, GANDHAM SIDDARDHA, S/o. Gandham Padmanabham, #401, Sri Poulomi Arcade, Road No. 1, Doctors Colony, Saroornagar, Hyderabad-500 035. By travelling Lost My Passport No: B1592679 Saroornagar to DSNR. Finders Call: 8885060070. NT-325205

★I, K.YADAIAH, S/o. Jangaiah, R/o. H.No. 3-63, Botiguda (V), Ramanujapur GP, Shamshabad (M), RR Dist., TG. That I Lost Original Regd. Sale Deed Doct. No: 3489/2013, Lost on: 02/04/2025, Regd. at SRO Shamshabad at while taking Xerox at Narkhuda Bus Stop area. If any found, please Call: 6302591708. NT-Mallu

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావ